ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 220 | పేజీలు: 4 | వెల: రూ.3/- | గురువారం 20 నవంబర్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి




# ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం

**ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నివాళులర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు**

హైదరాబాద్, నవంబర్ 19 (ప్రభాత ఉదయం)


రాష్ట్రంలో స్వయం సహాయ సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ మొదలైంది. హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి పలువురు మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా అంతకు ముందు నెక్లెస్ రోడ్‌లో ఆమె విగ్రహానికి సీఎం నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. నేటి నుంచి తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం (డిసెంబరు 9) నాటికి గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. రెండో దశలో మార్చి 1 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం (మార్చి 8) వరకు పట్టణ ప్రాంతాల్లోని మహిళలకు అందజేస్తారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ జరుగుతోందని మండల కేంద్రాల్లో ఘనంగా జరగాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చీరల పంపిణీ కోసం నియోజకవర్గానికి ప్రత్యేక అధికారిని నియమించాలని, మండల కేంద్రాల్లో పండుగ వాతావరణంలో చీరల పంపిణీ జరగాలని అన్నారు. ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని, ఆర్థికంగా మహిళలను నిలబెట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తోన్నట్లు చెప్పారు.

# సుప్రీంకోర్టు ఆదేశాలతో పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల భవిష్యత్తు ఏమిటి!

## స్పీకర్ నిర్ణయంపై నెలకొన్న ఉత్కంఠ?

హైదరాబాద్, నవంబర్ 19 (ప్రభాత ఉదయం)

రాజకీయ పార్టీల ఫిరాయింపులు తెలంగాణలో మరోసారి ఉద్ధృతమైన చర్చకు తెరలేపాయి. భారత రాష్ట్ర సమితి (బీఆర్‌ఎస్) నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన 10 మంది ఎమ్మెల్యేలపై అవినీతి చట్టం (టెన్త్ స్కెడ్యూల్) రాజకీయ దళారీ నిరోధక చట్టం ప్రకారం అనర్హత అభ్యర్థనలు వచ్చాయి. ఈ క్రమంలో సుప్రీంకోర్టు తాజాగా తీసుకున్న కఠిన నిర్ణయం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితిని కల్పించింది. తెలంగాణ అసెంబ్లీలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల సంఖ్య 10కి చేరడంతో బీఆర్‌ఎస్ పార్టీ బలహీనపడి, కాంగ్రెస్ ఆధిపత్యం మరింత పెరిగింది. 2023–24లో జరిగిన ఈ ఫిరాయింపులపై బీఆర్‌ఎస్ నాయకులు కేటీ రామారావు, పాడి కౌశిక్ రెడ్డి తదితరులు స్పీకర్‌కు అభ్యర్థనలు సమర్పించారు. అయితే, స్పీకర్ ఈ అభ్యర్థనలపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో విషయం హైకోర్టు, తర్వాత సుప్రీంకోర్టు లకు చేరింది. జులై 2025లో సుప్రీంకోర్టు స్పీకర్‌కు మూడు నెలల పాటు సమయం ఇచ్చి, పదవ షెడ్యూల్ ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఆ కాల పరిమితి ముగిసినా స్పీకర్ నిశ్శబ్దంగా ఉండటంతో బీఆర్‌ఎస్ నాయకులు కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేశారు. నవంబర్ 17, 2025న సుప్రీంకోర్టు ఈ అభ్యర్థనపై విచారణ జరిపింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్ నేతృత్వంలోని బెంచ్, స్పీకర్ చర్యలను తీవ్రంగా తప్పుపట్టింది. స్పీకర్ తన నిర్ణయాన్ని" అసెంబ్లీ కాలపరిమితి ముగిసే వరకు ఆలస్యం చేయడం అనుమతించబడదు" అని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో కోర్టు స్పీకర్‌కు ఒక వారం, రెండు వారాల పాటు సమయం ఇచ్చి ఎమ్మెల్యేల అనర్హత అభ్యర్థనలపై నిర్ణయం తీసుకోవాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఈ తీర్పు దేశవ్యాప్తంగా స్పీకర్ల పాత్రను పునర్విచారించేలా చేస్తోంది, ఎందుకంటే పార్టీ ఫిరాయింపులు రాజకీయ స్థిరత్వాన్ని దెబ్బతీస్తాయని కోర్టు గుర్తుచేసింది. స్పీకర్ తక్షణ కర్తవ్యం ఒత్తిడి నేపథ్యంలో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ (కాంగ్రెస్ సభ్యుడు) ముందు సంక్లిష్టమైన పరిస్థితి నెలకొంది. తక్షణ కర్తవ్యంగా అభ్యర్థనలపై విచారణ జరిపి, ఒక వారం లేదా రెండు వారాల్లోపు నిర్ణయం తీసుకోవాలి. టెన్త్ స్కెడ్యూల్ ప్రకారం, పార్టీ మార్పిడి చేసుకున్న ఎమ్మెల్యేలను అనర్హత వేటు వేయాలి, అయితే పార్టీ విలీనం ఆధారంగా మినహాయింపు ఉండవచ్చు. కానీ ఈ పార్టీ ఫిరాయింపులు విలీనం గా పరిగణించబడకపోవచ్చు, ఎందుకంటే ఇది పార్టీ మార్పు కాకుండా వ్యక్తిగత నిర్ణయాలు. స్పీకర్ ఈ నిర్ణయాన్ని తీసుకునేందుకు ఒత్తిడి పెరిగింది, ఎందుకంటే అవమాన హక్కు చర్యలు అతని రాజకీయ భవిష్యత్తును ప్రభావితం చేయవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్యపై ఎలా స్పందిస్తుంది? స్పీకర్ కాంగ్రెస్ సభ్యుడు కాబట్టి, పార్టీ



ఆదేశాలు పాటించవచ్చు. అయితే, సుప్రీంకోర్టు హెచ్చరికలు రాజకీయ ఒత్తిడిని పెంచుతున్నాయి. న్యాయ కోవిదులు కోర్టు వ్యాఖ్యలను 'స్పీకర్ పాత్రపై హెచ్చరిక'గా చూస్తున్నారు, ఇప్పుడు తీసుకునే నిర్ణయం భవిష్యత్తులో పార్టీ ఫిరాయింపులను అరికట్టవచ్చు. పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేల భవిష్యత్తు స్పీకర్ నిర్ణయంపై ఆధారపడి ఉంది. అనర్హత వేటు వేస్తే వారి స్థానాలు ఖాళీ అవుతాయి, బై-ఎలక్షన్లు(ఉప ఎన్నికలు)జరుగుతాయి. ఇది కాంగ్రెస్ మెజారిటీని మరింత బలోపేతం చేస్తుంది, ఎందుకంటే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోనే ఆ పార్టీ అభ్యర్థులుగా పోటీ చేసి గెలవవచ్చు. అయితే బీఆర్‌ఎస్ పార్టీ ఇది తమ పార్టీని బలహీనపరచడానికి అధికార పక్షం చేస్తున్న కుట్రగా చూస్తోంది. తాజా రాజకీయ పరిణామాల్లో, ఈ ఫిరాయింపులు కాంగ్రెస్ ను 64 సీట్ల నుంచి 74 సీట్లకు సంఖ్యా బలాన్ని పెంచాయి, బీఆర్‌ఎస్ ను 39 నుంచి 29 కి తగ్గించాయి. ఉప ఎన్నికలు జరిగితే, బై-ఎలక్షన్లో బీఆర్‌ఎస్ ప్రతీకార రాజకీయాలు చేపట్టవచ్చు, కానీ ప్రస్తుత వాతావరణంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నేపథ్యంలో ఆధిపత్యం చూపించవచ్చు. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం ఈ సంఘటన భారతదేశంలో రాజకీయ దళారీ నిరోధక చట్టం అమలును ప్రశ్నిస్తోంది. 1985లో ఆచరణలోకి వచ్చిన ఈ చట్టం ఫిరాయింపులను అరికట్టాలని ఉద్దేశించినా, స్పీకర్ల 'విచక్షణ' పదం వల్ల ఆలస్యాలు సృష్టిస్తున్నాయి. ఇప్పటివరకూ సుప్రీంకోర్టు మునుపటి తీర్పుల్లో స్పీకర్ల నిర్ణయాలు వివక్ష, స్వప్రయోజనాలకు అతీతంగా ఉండాలని చెప్పింది. తెలంగాణలో ఈ ఫిరాయింపులు కాంగ్రెస్–బీఆర్‌ఎస్ మధ్య శత్రుత్వాన్ని మరింత ఊపందుకునేలా చేస్తాయనడంలో ఎలాంటి సందేహమూ లేదు. బీఆర్‌ఎస్ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, 2028 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రజల్లో తమ బలం పెంచుకోవచ్చు. తాజా పరిణామాల్లో, సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం బలోపేతం కావటంతో, ఫిరాయింపులు కొనసాగవచ్చు. కానీ సుప్రీంకోర్టు ఈ ఒత్తిడి వల్ల భవిష్యత్ లో ఫిరాయింపులు తగ్గవచ్చు. బీఆర్‌ఎస్ ఈ తీర్పును 'విజయం'గా చూస్తూ, పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం పెంచుకుంటోంది. మరోవైపు, కాంగ్రెస్ లీడర్లు 'స్పీకర్ నిర్ణయం న్యాయపరమైనది' అని చెబుతున్నారు. ఈ సందర్భంలో తెలంగాణ రాజకీయాలు మరింత ఉత్కంఠగా, ఉత్సుకత ను పెంచే విధంగా ఉంటుంది. బై-ఎలక్షన్లు జరిగితే, అవి మరోసారి డ్రామాకు దారితీస్తాయి. మొత్తంగా సుప్రీంకోర్టు ఈ తీర్పు ద్వారా రాజకీయ కప్పదాట్లను అంతం చేయడానికి ఒక సంకేతంగా భావించవచ్చు. స్పీకర్ త్వరలో ఏదోఒక నిర్ణయం తీసుకుంటే తెలంగాణ రాజకీయాల్లో కొత్త అధ్యాయం మొదలవుతుంది. లేకపోతే రాజకీయ దళారీ నిరోధక చట్టంపై చర్యలు లేకపోతే రాజకీయ వ్యవస్థ మరిన్ని ప్రశ్నల సవాళ్లు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి. భవిష్యత్తులో పార్టీ ఫిరాయింపులపై తెలంగాణ స్పీకర్ ఇచ్చే తీర్పు దేశానికి మార్గదర్శకం కావాలని ఆశిద్దాం.



# వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్య భక్తులకే ప్రాధాన్యత

తిరుపతి, నవంబర్ 19 (ప్రభాత ఉదయం)

టీటీడీ పాలకమండలి సమావేశంలో పాల్గొన్న జంగా కృష్ణమూర్తి

బుధవారం అన్నమయ్య భవన్‌లో చైర్మన్ బిఆర్ నాయుడు అధ్యక్షతన జరిగిన టిటిడి బోర్డు సమావేశంలో ముఖ్య నిర్ణయాలు తీసుకున్నారు. వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్య భక్తులకే ప్రాధాన్యత.

**ముఖ్య నిర్ణయాలు:**

–డిసెంబర్ 30 – జనవరి 8 వరకు 10 రోజుల వైకుంఠ ద్వార దర్శనం

–మొత్తం 182 గంటల్లో 164 గంటలు సామాన్య భక్తులకు కేటాయింపు

–మొదటి మూడు రోజులకు శ్రీవాణి ఉ □300 దర్శనాలు రద్దు ు టోకెన్లు ఆన్‌లైన్ ఈ–డిప్ ద్వారా మాత్రమే

–జనవరి 2–8 తేదీల్లో రోజుకు 15,000 ప్రత్యేక ప్రవేశ టికెట్లు, 1,000 శ్రీవాణి టికెట్లు ఆన్‌లైన్‌లో విడుదల

–ఆర్జిత సేవలు, ప్రివిలేజ్ దర్శనాలు పూర్తిగా రద్దు

–సిఫార్సు లేఖలు స్వీకరించబడవు (ప్రోటోకాల్ ప్రముఖులు ప్రత్యక్షంగా వచ్చినప్పుడు మాత్రమే)

–రిజిస్ట్రేషన్లు: నవంబర్ 27 – డిసెంబర్ ఎ డిప్ ఫలితాలు: డిసెం. 2

–జనవరి 6–8: రోజుకు 5,000 టోకెన్లు స్థానికులకు ఎఫ్ ఐ ఎఫ్ ఓ విధానంలో అందుబాటులోకి తీసుకురావాలని పాలకమండలి నిర్ణయించింది.

**ఇతర ముఖ్యాంశాలు:**

పరాకామణి కేసుపై నిష్పక్షపాత విచారణ ఉ బాధ్యులపై కఠిన చర్యలకు బోర్డు తీర్మానం

లినవంబర్ 27న అమరావతిలో రెండో ప్రాకారం నిర్మాణ భూమిపూజలో సీఎం నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారు. ఈ సమావేశంలో ఈవో శ్రీ అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో శ్రీ వెంకయ్య చౌదరి, జెఈవో శ్రీ వీరబ్రహ్మం, బోర్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 19(ప్రభాత ఉదయం) జల సంరక్షణలో జల్ సంచయ్ జన భాగిదారీ జాతీయ అవార్డును అందుకున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. జలమండలి దేశంలోని అన్ని మున్సిపాలిటీలతో పోటీపడి అవార్డును సొంతం చేసుకోవడంతో అశోక్ రెడ్డిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ అవార్డును మంగళవారం 18న జలమండలి ఎండీ అశోక్ రెడ్డి న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో జరిగిన 6వ నేషనల్ వాటర్ అవార్డ్స్ కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము గారి చేతుల మీదుగా అందుకున్నారు. జలమండలికి జాతీయస్థాయిలో గుర్తింపు లభించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జల సంరక్షణలో జలమండలి చేపడుతున్న కృషికి గాను అవార్డుకు అందుకోవడం గర్వంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖ, జల వనరుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన '10 టాప్ మున్సిపల్ కార్పొరేషన్' కేటగిరీలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినందుకు జల్ సంచయ్ జన భాగిదారి 1.0 అవార్డ్ అందించారు. ఈ అవార్డు భాగంగా నీటి సంరక్షణ కార్యక్రమాల కోసం రూ.2 కోట్ల నగదు ప్రోత్సాహక బహుమతిని జలమండలికి అందిస్తారు. బుధవారం తెలంగాణ సచివాలయం సీఎం ఛాంబర్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, హైదరాబాద్ ఇంచార్జి మినిస్టర్ పొన్నం ప్రభాకర్ మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి పాల్గొన్న ఈ కార్యక్రమంలో జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్, డైరెక్టర్(ఆపరేషన్స్ -1), వినోద్ భార్గవ, కేంద్ర నోడల్ అధికారి జల్ శక్తి అభియాన్ కిరణ్ రెడ్డి, సెంట్రల్ గ్రౌండ్‌వాటర్ బోర్డు సైంటిస్ట్ డా.సుధీర్ కుమార్, జలమండలి ఇంకుడుగుంతల ప్రత్యేక అధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



జలమండలికి వచ్చిన అవార్డును సీఎం రేవంత్ రెడ్డికి అందజేస్తున్న ఎండీ అశోక్ రెడ్డి



ఆల్వాల్ లోని బాలాజీ వెంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు.

# భక్తుల ఇష్టదైవంగా వెలుగొందుతున్న బాలాజీ వెంకటేశ్వర స్వామి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబర్19(ప్రభాత ఉదయం)ఆల్వాల్‌లోని బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో దేవస్థాన హుండీలు లెక్కింపు చేపట్టారు. దేవాదాయ శాఖ పరిశీలకులు కే. మోహన్ రెడ్డి పర్యవేక్షణ లో విప్పి లెక్కింపగా 3 మాసములకు గాను రూ. 2,58,656/- ల ఆదాయం రావడం జరిగినదని పరిశీలకులు చెప్పారు. ఇట్టి హుండీల లెక్కింపు నందు దేవస్థాన ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ రాజా సంజయ్, గోపాల్ ఆలయ కార్యనిర్వాహణ అధికారి మరం వీరేశం, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వెంకట్ రావ్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, పి. శ్రీనివాస్ గౌడ్, కే. శ్రీనివాస్ గౌడ్, శారద, విజయ లక్ష్మి, సుమతి రెడ్డి, సీబీ రవి కుమార్, స్థానిక భక్తులు నిర్మల, శ్రీవాణి, కవిత, గీతాంజలి, చంద్ర మణి, రోజ, యమునతో పాటు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అత్తాపూర్ లో ఇందిరాగాంధీ జయంతి వేడుకలను నిర్వహిస్తున్న మహిళా కాంగ్రెస్ నాయకురాల్లు

## దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయురాలు స్వర్గీయ ఇందిరాగాంధీ:

### కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్యోతి భీమ భరత్

రాజేంద్రనగర్, నవంబర్ 19(ప్రభాత ఉదయం) దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప నాయకురాలు స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్యోతి భీమ భరత్ కొనియాడారు. బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ పుట్టరమాదేవి ఆధ్వర్యంలో అత్తాపూర్ డివిజన్ లో మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కేక్ కట్ చేసి ఇందిరా గాంధీ ని గుర్తు చేసుకుని గ్రామస్తులకు పండ్లు , మహిళలకు అత్యవసరమైన సానిటరీ ప్యాడ్స్ పంపిణీ చేశారు . ఈ సందర్భంగా జ్యోతి భీమ్ భారత్ మాట్లాడుతూ... కాంగ్రెస్ హయంలోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. స్వర్గీయ ఇందిరాగాంధీ స్ఫూర్తితో రాష్ట్రలో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రెసిడెంట్ మౌనిక నరేందర్, అత్తాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి , మహేష్ , కృష్ణమూర్తి, రవీందర్ , మహేశ్వరి , ఇతర కార్యకర్తలు ఈ ప్రోగ్రాం లో పాల్గొన్నారు.



బిజినేపల్లిలోని సిరు సంపదల అంజనేయ స్వామి ఆలయంలో పుష్పాభిషేకం చేస్తున్న గురుస్వామి

## ఘనంగా హనుమాన్ గాయత్రీ మహాయజ్ఞం: జయరాం

### ఆంజనేయ స్వాములకు అన్నప్రసాద వితరణ చేసిన భక్తులు

బిజినేపల్లి , నవంబర్19 (ప్రభాత ఉదయం)విశ్వావాను సంవత్సర కార్తీక చతుర్దశి పురస్కరించుని హనుమాన్ గాయత్రీ మహాయజ్ఞం మహోత్సవాన్ని అంజనేయ స్వామి మాలదార భక్తులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని సిరి సంపదల ఆంజనేయ స్వామి ఆలయంలో బ ధవారం మద్దిమడుగు క్షేత్ర పీఠాదిపతి కేతావత్ జయరాం ఆధ్వర్యంలో ఉదయం అంజనేయ స్వామి ఉత్సవ మూర్తులను గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా చెన్నకేశవ స్వామి ఆలయం నుంచి సిరి సంపదల ఆంజనేయ స్వామి ఆలయం వరకు వేలాది భక్తులతో శోభయమానంగా నిర్వహించారు. ఆలయంలో స్వామి వారికి అఖండ దీపారాధన, గణపతి పూజ, దత్తత్రేయ స్వామి పూజ భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఊరేగింపుగా తీస ని కొచ్చిన కళశాలతో మాన్యసూక్తంతో, సుగంధ ద్రవ్యములతో, పంచామృతంతో ఆంజనేయ స్వామి మూలవిరాట్ సిరిసంపదల భక్తాంజనేయ స్వామి కి, ఉ త్సవ మూర్తికి అంగ రంగ వైభవంగా అబిషేకాలు భక్తుల హర్షధ్వనుల మధ్య నిర్వహించారు. ఆనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు అన్న సంతర్పణ చేపట్టారు. ఆలయానికి వచ్చిన భక్తులకు గుబ్బ వేణమ్మ, గుబ్బ రాములు, దంపతులు, గుబ్బ ప్రసాద్ దంపతులు అన్నప్రసాద వితరణకు సహకారం అందించారని ఆలయ అభివృద్ధి కమిటి ఆధ్యక్షుడు నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఆలయనాకి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్లకుండా ఆలయ కమిటి సభ్యులు దుస్స సైదులు, సాయి, లక్ష్మయ్య, బానుప్రకాశ్ తదితరులు ఉన్నారు.



మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్.

## మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చేసిన సేవలు ప్రజలు మరువలేరు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 19(ప్రభాత ఉదయం) 133 వ డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ ఆధ్వర్యంలో ఓల్డ్ ఆల్వాల్ చౌరస్తాలో మాజీ ప్రధాని ఉక్కుమనిషి ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చేసిన సేవలను ప్రజలు ఎన్నడూ మరువరని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్ అన్నారు. బుధవారం కార్పొరేటర్ జితేంద్రనాథ్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై ఎన్నో సంక్షేమ పథకాలను అందించిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతుందని కొనియాడారు. దేశం కోసం తన ప్రాణాలను తృణప్రాయంగా వదులుకున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి సురేందర్ రెడ్డి, సూర్య కిరణ్, విగ్నేశ్వర రెడ్డి, నాగేశ్వరరావు, సర్వేష్ యాదవ్, సంతోష్ రెడ్డి, వెంకట్ గౌడ్, శేఖర్, నజీర్, బబిత, గాయత్రి, శశికళ, నిర్మల, సాయిరాం గౌడ్, మధు తదితరులు పాల్గొన్నారు.



## భారతదేశ అభివృద్ధికి ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం

### కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంచార్జి శేరి సతీష్ రెడ్డి

కూకట్ పల్లి, నవంబర్ 19 (ప్రభాత ఉదయం)

భారత దేశపు ఏకైక మహిళా ప్రధాన మంత్రి, భారత రత్న, ఉక్కు మహిళా, ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఎస్ ఎస్ ఆర్ క్యాంపు కార్యాలయంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ యొక్కకార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంచార్జి శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ గరీభి హటావో అనే నినాదం తో దేశం లో పేదరిక నిర్మూలం కోసం పాటుపడిన ఇందిరమ్మ, శత్రు దేశాలతో సింహ స్వప్నం లా గడగడ లాడించిన ఇందిరమ్మ, దేశ అభివృద్ధికి ఆమె చేసిన కృషి ఎంతో అభినందనీయం అని, దేశం కోసం తన ప్రాణాలని సైతం అర్పించిన ఘనత తనదని భయం ఎరుగని ఉక్కు మహిళగా ప్రసిద్ధి చెందింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో కెపి హెచ్ బి డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్, దేవసహాయం రవి, ఏఎంసి డైరెక్టర్ ఫణీంద్ర, కొమ్ము బాబు, రామక్రిష్ణ రెడ్డి, శ్రీధర్ చారి, గిరి నాయుడు, మనోజ్ కుమార్, కిరణ్, మెహబూబ్ మహిళా నాయకురాళ్ళు రేష్మ, వనజ, వాణీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దేశ సేవకై తన జీవితాన్ని అంకితం చేసింది ఇందిరా గాంధీ

### టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్

కూకట్ పల్లి, నవంబర్ 19 (ప్రభాత ఉదయం) భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ దేశ సేవకేతన జీవితాన్ని అంకితం చేసిందని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. భారతదేశ ప్రథమ మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ, దేశ సేవకై తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయురాలు స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నియోజకవర్గం కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలానగర్ డివిజన్ లో శ్రీకాంత్ పటేల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై పూల మాల చేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతు ఇందిరా గాంధీ నవంబర్ 19, 1917 సంవత్సరం భారతదేశంలోని అలహాబాద్ లో జన్మించారు. చిన్నతనంలోనే తన తండ్రి జవహర్‌లాల్ నెహ్రూ సహకారం తో దేశ రాజకీయాల్లోకి ప్రవేశించి తనదైన ముద్ర వేసారు. ఆమె బలమైన, దృఢ సంకల్పం కలిగిన నాయకురాలు. జాతీయ కాంగ్రెస్ పార్టి తరపున ఆమె న్యాయకత్వంలో దేశ ప్రధాన మంత్రి పదవి లో ఉన్నప్పుడు బ్యాంకుల జాతీయీకరణ, హరిత విప్లవం, బంగ్లాదేశ్ విముక్తి యుద్ధంలో ఆమె పోషించిన పాత్ర వంటి ముఖ్యమైన సంఘటనలు, 1984 అక్టోబర్ 31 న ఆమె హత్యకు గురయ్యే వరకు దేశ చరిత్ర అత్యంత ప్రభావ వంతమైన నాయకులలో ఒకరిగా భారతదేశ భవిష్యత్తు ను రూపొందించడంలో ఆమె కీలక పాత్ర పోషించారు. దేశ ప్రజల మనసులో ఇప్పటికి ఎప్పటికి శాశ్వతంగ నిలిచి పోయారని బండి రమేష్ అన్నారు. ఈ కార్యక్రమం లో ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గోపిశెట్టి రాఘవేందర్, తూము ఎల్లారావు, ఎల్లేష్ యాదవ్, సంధ్య, పులి శివ, శివ చౌదరి, సప్పిడి భాస్కర్, కృష్ణ రాజపుత్, సునీల్ యాదవ్, మధు సుధన్ నర్సింహా యాదవ్, ఎండీ చున్ను పాషా, మల్లేష్ యాదవ్, తూము కొండల్, జోజమ్మ, బండి సుధ, రజిత, మాధురి, కర్రేమ్మ, మస్తాన్, మైసయ్య యాదవ్, ఎండీ నయీమ్, తూము సచిన్, తోట రాజు,హరీష్ రాయపాటి, సప్పిడి వినీత్, హరి ప్రసాద్, భరత్, శివ గౌడ్, మోహన్ రావు,తదితరులు నాయకులు, పాల్గొన్నారు.



## కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోగల అభివృద్ధి పనులకు నిధులను వెంటనే మంజూరు చేయాలి

### కలెక్టర్ మనుచౌదరికి వినతి పత్రం అందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, నవంబర్ 19 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోగల అభివృద్ధి పనులకు నిధులను వెంటనే మంజూరు చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం కలెక్టర్ మనుచౌదరిని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కలిసి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై వినతి పత్రాలు సమర్పించారు. ముఖ్యంగా అల్లాపూర్ డివిజన్ లోని ముస్లిం గ్రేవియార్డ్ కు (యూసఫ్ నగర్) సంబంధించి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి పనులు వేగవంతము చేయాల్సిందిగా, అలాగే కేపి హెచ్ బి డివిజన్లోని రమ్య గ్రౌండ్ లో టి.ఎస్ హౌసింగ్ బోర్డు ఎమ్యూనిటీస్ స్థలము హ్యాండోవర్ చేసుకొని పాఠశాల నిర్మాణానికి సంబంధించి పనులకు నిధులు మంజూరు చేసి పనులు వేగవంతము చేయాలని, నిరుపేదలకు ఉపయోగపడే పాఠశాల నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని కోరారు. ఇప్పటికే పాఠశాల నిర్మాణం కొరకు పునాదులు వేసామని పనులు ముందుకు సాగక అక్కడ అస్తవ్యస్తంగా తయారైందని పాఠశాల నిర్మాణం పూర్తయితే ఎంతో మంది నిరుపేదలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, సబియా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ నీలం మధు

## ఉక్కు మహిళ ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం: నీలం మధు

### సంక్షేమం, అభివృద్ధికి చిరునామా ఇందిర పాలన

### ఇందిర స్ఫూర్తితోనే తెలంగాణలో రేవంత్ రెడ్డి పాలన

పటాన్ చెరు, నవంబర్ 19(ప్రభాత ఉదయం): దివంగత ప్రధాని ఇందిరాగాంధీ పరిపాలనా దక్షతతో భారత దేశ ఉక్కుమహిళగా పేరుగాంచారని, దేశం గర్వించదగ్గ వీరవనిత మాజీ ప్రధాని,భారతరత్న ఇందిరాగాంధీ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ పేర్కొన్నారు. బుధవారం ఇందిరాగాంధీ జయంతి పురస్కరించుకొని చిట్కూల్ లోని ఆయన నివాసం వద్ద, పేదలకు ఆమె అందించిన సేవలను స్మరించుకుంటూ ఆమె చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ పేదలకు సంక్షేమం, అభివృద్ధిని దగ్గరికి చేసి భారతీయుల గుండెలో పదిలంగా నిలిచిపోయారని ఆమె సేవలను కొనియాడారు. ఆనాడు దివంగత మహానేత ముందు చూపుతో చేపట్టిన సంక్షేమ పథకాల ఫలితంగా ఇప్పటికీ దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఇందిరమ్మ పాలన స్ఫూర్తితో తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తూ అన్ని వర్గాలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని అందిస్తుందని చెప్పారు.

## కేబీఆర్ కాలనీలో ఘనంగా మహా పడిపూజ



పటాన్ చెరు,నవంబర్ 19(ప్రభాత ఉదయం): భక్తి పారవశ్యంతో అయ్యప్ప స్వామి మహాపడి పూజ బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని కేబీఆర్ కాలనీ లో ఘనంగా నిర్వహించారు. వేద పండితులు డి.నారాయణ చార్యులు,శోభా రాణి చార్యుల దంపతుల ఆధ్వర్యంలో వారి స్వగృహంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు ఆలపించిన భక్తి గీతాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. భక్తి శ్రద్ధల నడుమ అయ్యప్ప నామస్మరణ మారు మోగింది. పూజాదికాలు అనంతరం స్వాములకు సహ పంక్తి భోజనాలతో, స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొలన్ రవిందర్ రెడ్డి, అభిరామ్ చార్యులు, రాజేశ్వర చార్యులు, రాధికా చార్యులు పెద్ద ఎత్తున అయ్యప్ప మాలాధారులైన స్వాములు , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



పటాన్ చెరు, నవంబర్ 19(ప్రభాత ఉదయం): భారతదేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు బొల్లారంలో ఘనంగా నిర్వహించారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ కాలనీలో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి స్థానిక బాలాజీ నగర్ వాసుల ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుండ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశపు కీర్తిని ప్రపంచం నలుమూలల చాటిచెప్పిన ఉక్కు మహిళా ఇందిరాగాంధీ అని కొనియాడారు.ఆమె రాజకీయ, వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని శక్తివంతమైన నాయకురాలిగా భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయయారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను ,సందీప్ రెడ్డి, సుధాకర్ ప్రభు, మణి చందన్ రాజు, వికాస్ సోను కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వందేమాతరం 150 వసంతాల కార్యక్రమం ఏర్పాట్లపై సమీక్షిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

## డిసెంబర్ 1న వందేమాతరం 150 వసంతాల సంబరాలు

### పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

### 30 వేల మంది విద్యార్థులతో ఒకే సారి. సామూహిక వందేమాతరం గీతాలాపన

పటాన్ చెరు,నవంబర్ 19(ప్రభాత ఉదయం): వందేమాతర గీతం రచించి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు డిసెంబర్ 1న పటాన్ చెరు పట్టణంలో 30 వేల మంది విద్యార్థులతో సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వందేమాతరం 150 ఏళ్ల సంబరాల కార్యక్రమం పై వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, నిర్వాహకులు, ఉపాధ్యాయులతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమానికి నినాదంగా మారిన వందేమాతరం గేయం కేవలం పాట మాత్రమే కాకుండా దేశభక్తి, ఐక్యత, త్యాగం, ధైర్యానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు. బంకిమ్ చంద్ర చట్టర్జీ రాసిన ఈ గేయం స్వాతంత్ర్య సమరయోధుల నుంచి పాఠశాల విద్యార్థుల వరకు, తరతరాలను దేశ ప్రేమతో ప్రేరేపించిందని ఉద్ఘాటించారు. అదే విధంగా వందేమాతరం మన దేశాన్ని ప్రగతి పథంలో నడిపించే నిత్య చైతన్య గేయమని అన్నారు. వందేమాతరం గేయం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డిసెంబర్ 1వ తేదీన పటాన్చెరు పట్టణంలోని నోవాపాన్ పరిశ్రమ సమీపంలోని మైదానంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు,సామూహిక గీతాలాపన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి పాఠశాల, కళాశాలలకు విద్యార్థినీ విద్యార్థులు,అన్ని శాఖల ఉద్యోగులు, పుర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారని తెలిపారు. కార్యక్రమం సందర్భంగా ఎవరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్, సిఐ వినాయక్ రెడ్డి,. జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, ఎంపీటీవో యాదగిరి, మండల విద్యా శాఖ అధికారులు రాథోడ్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి




సీఎం రేవంత్ రెడ్డితో వీసీలో పాల్గొన్న కలెక్టర్, ఇతర అధికారులు

### ఆడబిడ్డ లకు సారెగా ఇందిరమ్మ చీర

### రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 19(ప్రభాత ఉదయం): ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం పైన సచివాలయం నుండి బుధవారంఅన్ని జిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య సభ్యులతో ప్రారంభమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నామన్నారు. ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు. ఒక పండగ వాతావరణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. మహిళల ఉన్నతి, తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టండన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు వాటికి మహిళలను యజమానులను చేశామన్నారు. స్కూల్స్ లో యూనిఫారం కుట్టే, కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకే అప్పగించామన్నారు. ఇందిరమ్మ క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశాం ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్ తో సంప్రదింపులు చేస్తున్నాం, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. కోటి మంది మహిళలలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇవాళ్టి నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు. మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు. కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వీసీ అనంతరం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులతో మహిళా సమాఖ్య వారితో మాట్లాడుతూ, జిల్లా లో ఉన్న 11,237 స్వయం సహాయక సంఘాలలో 1,36,747 మంది సభ్యులు ఉన్నారని, 1,15,143 మందికి ఇప్పటివరకు ఇందిరమ్మ చీరలు వచ్చాయాని తెలిపారు. ముందుగా గ్రామీణ ప్రాంతాల్లో జరిగే ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమాన్ని పండుగ వాతావరణం లో జరుపుకోవాలన్నారు. మండల స్థాయి, గ్రామ స్థాయి లో ఒక కమిటీ ని ఏర్పాటు చేసి చీరల పంపిణి సజావుగా జరగాలన్నారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక అధికారిని నియమిస్తా మన్నారు. ప్రతీ గ్రామం లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను,ప్రతీ గోదాం కి ఇంచార్జి లను పెట్టాలన్నారు. చీరల పంపిణీ చేయగానే సంబంధిత మహిళ అక్విటెన్స్ ను, ఫేషియల్ రికగ్నైజేషన్ వివరాలని పంపించాలని జిల్లా, మండల మహిళా సమాఖ్య అధ్యక్షులకు కలెక్టర్ తెలిపారు. ఈ వీసీ లో అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, బెన్షలోమ్, ఏపిడి నూరోద్దీన్, డీపీఎం లు, ఏపీఎం లు, జిల్లా, మండల సమాఖ్య అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## వయోవృద్ధుల అనుభవం వెలకట్టలేనిది

### అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 19(ప్రభాత ఉదయం)వయోవృద్ధులు తమ జీవిత అనుభవంతో పిల్లలకు మంచి విషయాలు చెబుతుంటారని, వెలకట్టలేని ఆ విషయాలను పాటిస్తే ప్రతి ఒక్కరూ ఎదిగేందుకు అవకాశం ఉంటుందని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ ఆధ్వర్యంలో, సీనియర్ సిటిజన్ ఫోరం సహకారంతో బుధవారం గద్వాల ఐడిఓసి సమావేశ మందిరంలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... మన దేశంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ క్రమంగా తగ్గుతోందని, ఈ పరిస్థితులకు కారణాలేంటో అధ్యయనం చేసి పరిష్కరించవలసిన అవసరం ఉందన్నారు. వయోవృద్ధుల సంక్షేమానికి ప్రవేశపెట్టిన అనేక చట్టాలు ఉన్నప్పటికీ ఏ తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ఇబ్బంది పెట్టాలని చూడరన్నారు. యువత భవిష్యత్తులో వృద్ధులు కాక తప్పదని తెలుసుకుంటే వారి తల్లిదండ్రులను తాము ఇప్పుడు బాగా చూసుకుంటేనే తమ పిల్లలు కూడా తమ బాగోగులు చూస్తారని తెలుసుకోవాలన్నారు. అనంతరం వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ముఖ్య అతిధులు బహుమతులు అందజేశారు. అలాగే వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన సీనియర్ సిటిజన్స్ ను శాలువా, జ్ఞాపికతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్ పి శంకర్, ఆర్డిఓ అలివేలు, జిల్లా సంక్షేమ అధికారిని సునంద, సీనియర్ సిటిజన్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు మోహన్ రావు, ఇండియన్ రెడ్ క్రాస్ సంఘం జిల్లా చైర్మన్ అయ్యపురెడ్డి, బ్రహ్మకుమారిస్ గద్వాల ప్రతినిధి మంజుల, తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులు దేశభక్తి భావాలను పెంపొందించుకోవాలి

### ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేత

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్19(ప్రభాత ఉదయం)విద్యార్థులు దేశభక్తి భావాలను పెంపొందించుకుని, ఉన్నతమైన లక్ష్యాల వైపు అడుగులు వేయాలని ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్ కన్వీనర్ ఠాగూర్ రితి సింగ్ కోరారు. మంగళవారం ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని పురస్కరించుకుని ఏబీవీపీ గద్వాల శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపన్యాస, వ్యాస రచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బుధవారం ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్ కన్వీనర్ ఠాగూర్ రితి సింగ్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఉపన్యాస పోటీలో మొదటి బహుమతి ప్రగతి స్కూల్,రెండవ బహుమతి విశ్వేశరయ్య,మూడవ బహుమతి నోబుల్ స్కూల్ విద్యార్థులు అందుకోగ, వ్యాసరచన పోటీలో మొదటి బహుమతి ప్రగతి స్కూల్రెండవ బహుమతి బెటర్ లైఫ్ స్కూల్,మూడవ బహుమతి నోబుల్ స్కూల్ విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఏబివిపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కరుణాకర్,గద్వాల్ జిల్లా ప్రముఖ ఆంజనేయులు,గద్వాల్ నగర కార్యదర్శి నరేష్ పటేల్, ఎస్ఎఫ్ డీ జిల్లా కన్వీనర్ ఎం. నరేష్, ఎబివిపీ జిల్లా కన్వీనర్ గుండిమి రఘువంశీ, నగర ఉపాధ్యక్షులు పద్మశ్రీ, సోషల్ మీడియా ఇంచార్జ్ సురేష్ నితిన్, సూర్య తేజ, నరేంద్ర,తేజ,మంజునాథ్, ఉదయ్, నితిన్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



ఇందిరా గాంధీకి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## దేశానికి బలమైన నాయకత్వం అందించిన ఘనత ఇందిరా గాంధీది!

### మహదేవుని శ్రీనివాస్, కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 19 (ప్రభాత ఉదయం): భారత్ రత్న, మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ 108వ జయంతి సందర్భంగా జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్, కొమురవెల్లి మండల కేంద్రంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ గాంధీ కుటుంబం లేకుండా దేశానికి స్వాతంత్ర్యం లేదు అని, నేడు బీజేపీ కేంద్ర ప్రభుత్వం గాంధీ, నెహ్రూ కుటుంబ చరిత్రపై అపవాదులు సృష్టించి రాజకీయ పబ్బం గడుపుకునేందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు. దేశంలో రాజకీయ శూన్యత ఏర్పడిన సమయంలో ఇందిరా గాంధీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారని , అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఎంతో కృషి చేశారని,మన శత్రు దేశమైన పాకిస్తాన్ పై ఇందిరమ్మ విజయం సాధించి బాంగ్లాదేశ్ ఏర్పాటు చేయడంలో విజయం సాధించారని, ఆమె ప్రపంచంలో శక్తి వంతమైన మహిళగా గుర్తింపు పొందడం దేశంలో అపార ఖాలిగా వాజపేయి లాంటి ప్రతిపక్ష నేతలు సైతం మెచ్చుకునే స్థాయిలో పాలన సాగించారని అన్నారు. ఇందిరమ్మ తన పాలనా కాలంలో గరిబీ హఠావో నినాదంతో పేదలకు మంచి చేసేందుకు ఎంతో కృషి చేశారని బ్యాంక్ ల జాతీయకరణ, భూముల పంపిణీ, రాజ భరణల రద్దు, 20 సూత్రల పథకం, పేదలకు కూడు, గూడు, గుడ్డ లాంటి కనీస అవసరాలను తీర్చడం లాంటి అనేక అద్భుతమైన కార్యక్రమాలను చేపట్టారని,ఇందిరమ్మ స్ఫూర్తితో మా ప్రభుత్వం ముందుకు వెళుతోందని మహిళలకు పెట్రోల్ బంక్ లు నిర్వహించుకునేలా ప్రోత్సహించామని, ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలని యజమానులను చేశాం, ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని, కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులని చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం పనిచేస్తుందని, తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరపున సారె పెట్టి గౌరవించాలని భావించామని, అందుకే కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేస్తున్నామని,నేటి యువత కు కాంగ్రెస్ పార్టీ చరిత్ర, ఇందిరమ్మ త్యాగాలు, నెహ్రూ, గాంధీ కుటుంబాల గురించి తెలుసుకోవాలన్నారు.. ఇందిరమ్మ హత్యకు గురై నాలుగు దశాబ్దాలు దాటినా కూడా ఇంకా దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉన్నారని అన్నారు. ప్రజల నుంచి గాంధీ కుటుంబాన్ని విడదీయలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల నాయకులు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.



## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్19(ప్రభాత ఉదయం)విజ్ఞానాన్ని పెంచే గ్రంథాలయాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారిని విజయలక్ష్మి అన్నారు. 58వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా బుధవారం జిల్లా గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో శ్రీసంతాన వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థినిలను ఆమె అభినందించారు. విద్యార్థులు కళా నైపుణ్యాన్ని ప్రదర్శించడం చాలా సంతోషంగా ఉందని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది రామాంజనేయులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థినీలు పాల్గొన్నారు.



విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షా చేస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

## విద్యుత్ సమస్యలను అత్యవసరంగా పరిష్కరించకపోతే కఠిన చర్యలు తప్పవు

### పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి

### దేవరుప్పుల మండల విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 19(ప్రభాత ఉదయం): పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరుప్పుల మండలానికి చెందిన విద్యుత్ శాఖ అధికారులతో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి అధ్యక్షతన బుధవారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల వ్యాప్తంగా ఉన్న విద్యుత్ సరఫరా సమస్యలు, లోపాలు, మరమ్మతులు, ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణపై విస్తృతంగా చర్చించారు..సమావేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ అంతరాయాలు, లో–వోల్టేజ్ సమస్యలు, పంటసేద్యానికి అవసరమైన విద్యుత్ అందుబాటు, గ్రామాల్లో పురాతనమైన విద్యుత్ స్తంభాలు%–%వైర్లు మార్పిడి వంటి అంశాలపై ఎమ్మెల్యే అధికారులు నుంచి వివరాలు తీసుకున్నారు. ప్రతి గ్రామానికి ప్రాధాన్యత క్రమం ప్రకారం పని ప్రణాళిక సిద్ధం చేసి తక్షణమే అమలులో పెట్టాలని ఆదేశించారు..ఇటీవల వరుసగా వచ్చిన ఫిర్యాదులను ఉదహరిస్తూ, విద్యుత్ సమస్యలను అత్యవసరంగా పరిష్కరించకపోతే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం ప్రభుత్వం ప్రధాన కర్తవ్యంమని, అందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని సూచించారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న కొత్త కనెక్షన్లు, ట్రాన్స్‌ఫార్మర్ అప్‌గ్రేడేషన్, ఎక్కడైనా ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలను తొందరగా మార్పిడి చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, మండల ప్రజలకు నిరంతరాయ, సురక్షిత విద్యుత్ సరఫరా అందించడంలో ఎలాంటి రాజీ ఉండకూడదని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమీక్షలో సంబంధిత డీఈలు,ఎఈలు, లైన్‌మెన్లు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన కొమ్మూరి



జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 19 (ప్రభాత ఉదయం): జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఘన విజయాన్ని సాధించిన ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ ని బుధవారం జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి లు యూసుఫ్‌గూడాలోని వారి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ విజయం అంటే కేవలం ఓటు కాదు%౯ ప్రజల హృదయంలో వేసిన ముద్ర. జూబ్లీహిల్స్ ప్రజలు చూపిన విశ్వాసం, తెలంగాణలో కాంగ్రెస్ పట్ల పెరుగుతున్న, నమ్మకానికి నిదర్శనం అన్నారు.




బాధితకుటుంబాన్ని పరామర్శిస్తున్న ఝాన్సీ రాజేందర్ రెడ్డి

## లక్ష్మీనారాయణపురం గ్రామంలో బాధితకుటుంబాలను పరామర్శించిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 19(ప్రభాత ఉదయం): జిల్లా లోనిపాలకుర్తి మండలం, లక్ష్మీనారాయణపురం గ్రామంలో ఇటీవల మరణించిన గ్రామ సీనియర్ నాయకులు మజ్జిగ రమేష్, సోమనారాయన, బండిపల్లి ఉప్పలయ్య, కుటుంబాలను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి బుధవారం పరామర్శించారు..ప్రతి కుటుంబాన్ని వేర్వేరుగా సందర్శించిన ఝాన్సి రాజేందర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి, వారికి అవసరమైన అన్ని విధాల సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మండల నాయకులు, గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

## మరోమారు మానవతావాదిగా..

### అనాథ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన ఎండిఆర్ ఫౌండేషన్



పటాన్ చెరు నవంబర్ 19(ప్రభాత ఉదయం): సేవా తత్పరతతో నిత్యం సమాజ సేవలో భాగమై తనదైన స్థానాన్ని నిలబెట్టుకున్న ఎండిఆర్ ఫౌండేషన్ మరో అనాథ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించి తమ సేవా భావాన్ని చాటుకుంది. ఇప్పటివరకు ఈ ఫౌండేషన్ సుమారు 582 అనాథలకు అంత్యక్రియలు నిర్వహించింది. అలాగే ఎంతో మంది పేద, అభాగ్యులకు ఆర్థిక సహాయం, రేషన్ కిట్లు అందిస్తూ సేవలను కొనసాగిస్తోంది. ఈ సేవా కార్యక్రమాల భాగంగా బుధవారం ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి పృథ్వీరాజ్ ఆర్థిక సహకారంతో మరో అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. పటాన్ చెరు నూతన మార్కెట్ సమీపంలో చెత్త కాగితాలు ఏరుకుంటూ జీవనం సాగిస్తున్న ఒక వృద్ధురాలు కిందపడిన విషయం తెలిసిన స్థానికులు సమాచారం ఇవ్వడంతో, ఆమెను ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఆమె మరణించగా, ఆ వృద్ధురాలికి సంబంధించిన వారు ఎవరూ ముందుకు రాకపోవడంతో ఎండిఆర్ ఫౌండేషన్ ఆమెకు అంత్యక్రియలను నిర్వహించింది.

# మహిళల ఉన్నతి- తెలంగాణ ప్రగతి

## ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సాంప్రదాయం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 19(ప్రభాత ఉదయం)ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణసంప్రదాయమని, కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీకార్యక్రమాన్ని ప్రారంభించామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అన్నారు.బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నంప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేంనరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,ఉన్నతాధికారులతో కలిసి ఇందిరమ్మ చీరల పంపిణీ పై వివిధ జిల్లాలకలెక్టర్లు, మహిళా సమాఖ్య సభ్యులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిదిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... స్వర్గీయఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా రాష్ట్రంలో కోటి మంది మహిళలకు కోటిఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నామని తెలిపారు.ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయమని, ఇందులో భాగంగాఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించుకుందని, ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియకు సంబంధించి ప్రతీనియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని, నియోజకవర్గాల్లోనిఅన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలోఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు. చీరల పంపిణీ కార్యక్రమం ఒక పండగవాతావరణంలో


సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులతో కలెక్టర్ నారాయణరెడ్డి

చేపట్టాలని సూచించారు. మహిళల ఉన్నతి- తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టిందని, మహిళలకు ఆర్టీసీబస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు, వాటికి మహిళలను యజమానులను చేశామన్నారు. స్కూల్స్ లో యూనిఫారం కుట్టే కుట్టుపని బాధ్యత మహిళా సంఘాలకేఅప్పగించాం, ఇందిరమ్మ క్యాంటీన్లు, శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళాశక్తి బజార్ ఏర్పాటు చేశామని, ఆన్ లైన్ మార్కెట్ కోసం అమెజాన్ తోసంప్రదింపులు చేస్తున్నామని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మహిళలుతయారు చేసిన ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం, కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకువెళుతోందని, పూర్తి వివరాలతో ప్రతీ మహిళకు ఇందిరమ్మ చీరలు అందేలాఅధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని మహిళా సమాఖ్య సభ్యులకు వివరించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇవాల్టి నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీఉంటుందని, మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరలపంపిణీ ఉంటుంది కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వంనిర్ణయించిందని, వివాదాలకు తావు లేకుండా ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రక్రియపూర్తి చేయాలని జిల్లాల కలెక్టర్లకు, సంబంధిత అధికారులకు, మహిళా సమాఖ్యసభ్యులకు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రంగారెడ్డి జిల్లా నుండిజిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, పిడి డిఆర్డిఏ శ్రీలత, డిపిఒసురేశ్ మోహన్, మున్సిపల్ కమిషనర్లు, పిడి మెప్మా వెంకట నారాయణ,జిల్లాలోని వివిధ మండలాల మహిళా సమాఖ్య సభ్యులు, సంబంధిత అధికారులుతదితరులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ సి.నారాయణరెడ్డి సంబంధిత అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న ప్రతి మహిళా సమాఖ్యసభ్యులకు ఇందిరమ్మ చీరలు అందించే విధంగా ప్రణాళికను సిద్ధం చేసుకొనిపంపిణీ చేయాలని, చీరల పంపిణీ కార్యక్రమం విషయం స్థానిక ప్రజాప్రతినిధులకుముందస్తు సమాచారం అందించి వారిని తప్పనిసరిగా భాగస్వామ్యం చేయాలని,ఎలాంటి వివాదాలకు తావు లేకుండా చీరల పంపిణీ చేసి కార్యక్రమాన్నివిజయవంతం చేయాలన్నారు.


ఎస్ ఈ శ్రీరామ్ మోహన్ ను సన్మానిస్తున్న టీఆర్ వి కె ఎస్ నాయకులు


ఇన్చార్జి ఎస్ ఏ ఓ కొండారెడ్డిని సన్మానిస్తున్న టీఆర్ వికేఎస్ నాయకులు

## ఎస్ ఈ శ్రీరామ్ మోహన్, ఇంచార్జ్ ఎస్ ఏ ఓ కొండారెడ్డిని కలిసిన టీఆర్ వికేఎస్ నాయకులు

రాజేంద్రనగర్, నవంబర్ 19 (ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ ఈ శ్రీరామ్ మోహన్, ఇంచార్జ్ ఎస్ ఏ ఓ కొండారెడ్డిని బుధవారం తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం సంఘంరాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కరెంట్రావు ఆధ్వర్యంలో ఎస్ ఈ శ్రీరామ్ మోహన్, ఇంచార్జ్ ఎస్ ఏ ఓ కొండారెడ్డి నన్ను శాలువార్త సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సర్కిల్ అధ్యక్ష, కార్యదర్శులు, డివిజన్ కార్యవర్గ సభ్యులు , నాయకులు , సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు శివరాంపల్లిలో విద్యుత్ సరఫరాల అంతరాయం



రాజేంద్రనగర్, నవంబర్ 19(ప్రభాత ఉదయం) శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం గురువారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తెలిపారు. సెక్షన్ పరిధిలో గల భవాని కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం రెండున్నర వరకు భవాని కాలనీ, ప్రేమావతి పేట, పివి ఫ్లై ఓవర్ పిల్లర్ నెంబర్ 285 ప్రాంతం, సులేమాన్ నగర్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన సులేమాన్ నగర్, ఖాజా హొటల్ సులేమాన్ నగర్, బాబా దర్గా, మహమూద్ దర్గా, డైమండ్ సిటీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

## నూనెగింజల సాగు పై రైతులు దృష్టి సారించాలి

బుద్వేల్, నవంబరు 19 (ప్రభాత ఉదయం): నూనె గింజన సాగుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహకారాలను నూనె గింజల సాగు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ అధనపు డైరెక్టర్ కె విజయ్ కుమార్ అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ సీడ్స్ రీసెర్చ్ (ఐఐఓఆర్) లో రబీ లో నూనె గింజల సాగుపై తీసుకోవల్సిన జాగ్రత్తలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కర్నూల్, నాగర్ కర్నూల్, సిద్దిపేట, ధారూర్, వికారాబాద్ జిల్లాలకు చెందిన 400 మంది నూనె గింజల రైతులు పాల్గొన్నారు. రైతులకు నూనె గింజల ఉత్పత్తి, రైతుల ఆదాయం పెంపు, సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. వ్యవసాయశాఖ సహాయ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ జాతీయ నూనెల మిషన్, నూనె గింజల సాగును ప్రోత్సహించేందుకు అందుబాటులో ఉన్న అవకాశాల గురించి రైతులకు వివరించారు.

**పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించిన రైతులు**

పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 21వ విడుదల సందర్భంగా రాజేంద్రనగర్ లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ సీడ్స్ రీసెర్చ్ (ఐఐఓఆర్) ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. తొమ్మిది కోట్ల మంది అర్హత కలిగిన రైతుల ఖాతాలలోకి రూ.18వేల కోట్లను నేరుగా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ ఫర్ చేయడం జరిగింది.

## ఒడిశా వ్యవహారాల, ఏఐసీసీ కార్యదర్శిగా జెట్టి కుసుమ్ కుమార్ నియామకం

### మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి, నవంబర్ 19 (ప్రభాత ఉదయం) ఏఐసీసీ కార్యదర్శిగా, ఒడిశా రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌చార్జిగా నియమితులైన జెట్టి కుసుమ్ కుమార్ ని వారి స్వగృహంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మీ నిరంతర సేవ, క్రమశిక్షణ, పార్టీపట్ల ఉన్న నిబద్ధత ఈ ప్రతిష్టాత్మక పదవిని అందుకోడానికి కారణమయ్యాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, పవన్ తదితరులు పాల్గొన్నారు.


సాయిబాబా నగర్ చౌరస్తాలో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ సదాలక్ష్మి


ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ మైలార్ దేవుపల్లి డివిజన్ అధ్యక్షుడు ఎన్ ధనుంజయ


బన్సీలాల్ నగర్ చౌరస్తాలో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ రాజేంద్రనగర్ నాయకులు ఎం శ్రీకాంత్

## రాజేంద్రనగర్ సర్కిల్‌లో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

బుద్వేల్, నవంబరు 19 (ప్రభాత ఉదయం): భారత దేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటి చెప్పడంలో భారత దేశ మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చేసిన కృషి ఎనలేనిదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎ సదాలక్ష్మీ అన్నారు. మాజీ ప్రధాని స్వర్గీయ ఇం దిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదాలక్ష్మీ అధ్వర్యంలో సాయిబాబానగర్ లో గల ఇందిరాగాంధీ విగ్రహానికి బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళలతో కలసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఇం దిరాగాంధీ దేశం కోసం చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో క్రిష్ణవేణి, అరుణదేవి, శంకరమ్మ, సూర్యకుమారి, రహీమా బేగం, ఆంజనమ్మ, సుశీల, సరిత, శివలీల, ప్రమీల, రేవతి, సుమాంజలి, సుహాసిని లు పాల్గొన్నారు.


కాలనీ సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ లలితా రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న సీఎస్ కె విల్లాస్ ప్రతినిధులు

## సమస్యల వలయంగా సీఎస్ కె విల్లాస్

### సీఎస్ కె విల్లాస్‌లోని సమస్యలను మున్సిపల్ కమిషనర్ కు వివరించిన కమిటీ సభ్యులు

### విల్లాస్‌లో సమస్యలు పరిష్కరిస్తాం: మున్సిపల్ కమిషనర్ సునీతారెడ్డి

షాద్ నగర్, నవంబర్ 19(ప్రభాత ఉదయం) షాద్ నగర్ పట్టణంలోని సి ఎస్ కె విల్లాస్ లో సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి సీఎస్కే విల్లాస్ లో విల్లాలు ఖరీదు చేసి యజమానులుగా మారిన సీఎస్కే విల్లాస్ లోని సమస్యలు ఎక్కడికక్కడే తిష్ట వేసి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిపోయాయి. విల్లాస్ లోని సమస్యలు పరిష్కరించాలని సీఎస్ కె కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో షాద్ నగర్ మున్సిపల్ కమిషనర్ ను కలిసి కాలనీ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. కాలనీలో ఎదురవుతున్న ప్రధాన సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. కాలనీలో ప్రధాన సమస్యలు రహదారుల దుస్థితి,స్ట్రీట్ లైట్స్ పని చేయకపోవడం,డ్రైనేజ్ సమస్యలు, రహదారుల వెంట పెరిగిన పిచ్చి మొక్కలతో కూడిన పొదల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కమిషనర్ కు వివరించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి ని కోరమని కమిటీ సభ్యులు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని కమిషనర్ సునీత రెడ్డి తెలిపారని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో విల్లాస్ కమిటీ గౌరవ అధ్యక్షులు అరటి యాదయ్య,అధ్యక్షులు బంటారం మహేష్ గౌడ్, ఉపాధ్యక్షులు ఇంజమూరి గోపాల్, పోలేపల్లి రమేష్ గౌడ్, కోశాధికారి మ్యాన బాలకృష్ణ , జాయింట్ సెక్రెటరీ బిక్షపతి, దత్తు సలహాదారు తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


## రాజేంద్రనగర్‌లో నేడు జాగృతి జనం బాట కార్యక్రమం


చలసాని విష్ణు మూర్తి

బుద్వేల్, నవంబరు 19 (ప్రభాత ఉదయం): ఈ నెల 20న ఉదయం 10 గంటలకు రాజేం ద్రనగర్ సర్కిల్ పీడీపీ చౌరస్తాలో నిర్వహించనున్న జాగృతి జనం బాట కార్యక్రమానికి తెలం గాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు కవిత హాజరౌతున్నారని సీనియర్ నాయకులు చలసాని విష్ణుమూర్తి అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జాగృతి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కవిత ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడానికి జనం బాట చేపట్టారన్నారు.

## పేదల మేలు కోసం పోరాడే పార్టీ సీపీఐ పార్టీ: పశ్య పద్మ

బుద్వేల్, నవంబరు 19 (ప్రభాత ఉదయం): ప్రజలకు అన్ని రంగాలలో మేలు కలుగాలంటే భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) కు ప్రజలు అండగా నిలిచి ఎన్నికలలో సీపీఐ అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. డిసెంబరు 26న ఖమ్మం లో జరుగనున్న సీపీఐ 100 సంవత్సరాల వార్షికోత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 15 నుంచి ప్రారంభమైన సీపీఐ ప్రచార బస్సు యాత్ర బుధవారం రాజేంద్రనగర్ కు చేరుకుంది. బస్సు యాత్రకు రాజేంద్రనగర్ సర్కిల్ సీపీఐ కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. బస్సు యాత్రలో వచ్చిన ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వల్లి ఉల్లి ఖాద్రీ, రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి నరేందర్ ప్రసాద్, ప్రజానాట్యమండలి కళాకారుడు ఉప్పలయ్య తో పాటు 16 మంది కళాకారులు. ఉన్నారు. ఈ సందర్భంగా పశ్య పద్మ మాట్లాడుతూ, రిజర్వేషన్లు దేశంలో కొనసాగాలన్నా, మహిళలకు 50శాతం రిజర్వేషన్లు రావాలన్నా, పేదలకు ఇండ్లు, ఉచిత వైద్యం, ఉచిత విద్య లాం టి పథకాలు కొనసాగాలన్నా సీపీఐ లాంటి పార్టీలు ఉంటేనే సాధ్యం అన్నారు. దేశ స్వాతంత్ర్యం లో, స్వాతంత్ర్యానంతరం ప్రజలకు మేలు చేసే పథకాలు, విధానాలు ఉన్నాయంటే అది సీపీఐ పోరాటం ద్వారానే సాధ్యమైనాయని గుర్తుంచుకోవాలన్నారు. ఒక నాటి చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోకి వచ్చే రాజేంద్రనగర్ నియోజకవర్గం లో నివాసం ఉండే కార్మికులు. పేదలు, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి, ఇక్కడి భూములను కాపాడటానికి సీపీఐ ఎనలేని పోరాటాలు చేసిం దని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రంగారెడ్డి జిల్లా మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు, రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, జిల్లా కార్యవర్గ సభ్యులు రియాజ్, జిల్లా సమితి సభ్యులు జె అనంద్ గౌడ్, కన్యగారి 'లక్ష్మీ, స్వామిగౌడ్, ఎండీ షఫీ, భాజ లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.


రాజేంద్రనగర్‌కు చేరుకున్న బస్సు యాత్ర సందర్భంగా మాట్లాడుతున్న సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ


బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పిస్తున్న ఐ సీ డీ ఎస్ అధికారులు

## బాల్య వివాహాలకు దూరంగా ఉండాలి

బుద్వేల్, నవంబరు 19 (ప్రభాత ఉదయం) : బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని అత్తాపూర్ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్వేత అన్నారు. ఐసీడీఎస్ శేరిలింగంపల్లి ప్రాజెక్టు పరిలోని హైదర్ గూడ సెక్టార్ సూపర్వైజర్ ఎ శారధ ఆధ్వర్యంలో బుధవారం అత్తాపూర్ కమ్యూనిటీ హాల్ లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిం డకముందు, మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండకముందు వివాహాలు చేయవద్దన్నారు. ఇది చట్టరీత్యా నేరం కూడా అని గుర్తు చేశారు. పిల్లలకు చిన్న వయస్సులో వివాహం చేయడం వల్ల అనారోగ్య సమస్యలు ఏర్పడతాయన్నారు. పిల్లలు బాల్యం అనుభవించకముందే బాల్యానికి దూరం అవుతారన్నారు. బాల్య వివాహాలు చేసినట్లయితే ప్రసవ సమయంలో చాలా ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. ఫిట్స్ రావడం, రక్తహీనతకు గురి కావడం, తల్లి మరణించడం లాంటి సమస్యలు ఉత్పన్నమౌతాయన్నారు. తమ పిల్లలు బయట ఎలాంటి స్నేహాలు చేస్తున్నారో తల్లిదండ్రులు గమనిస్తు ఉండాలన్నారు. పిల్లలతో స్నేహపూర్వకంగా వ్యవహరించడం మం చిదన్నారు. చిన్న వయస్సులో వివాహం చేసుకోవడం వల్ల శరీరం యొక్క ఎముకలు 14 సం వత్సరాలకు అభివృద్ధి చెందవన్నారు. 18సంవత్సరాలు నిండిన తర్వాత అవయవాలు గట్టి పడతాయన్నారు. 20 సంవత్సరాలు వస్తే కాల్షియం, మెగ్నిషియం, జింక్ అనేవి శరీర బాగాలకు అందుతాయన్నారు. హింసకు గురైన మహిళలకు, బాలికలకు అవసరమైన సేవలందించడానికి సఖీ కేంద్రాలు ఉన్నాయన్నారు. అందుకే తల్లిదండ్రులు తప్పనిసరిగా సరైన వయస్సు వచ్చాకే తమ పిల్లలకు వివాహాలు చేయడం మంచిదన్నారు.

## మార్చిలోగా కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలి

### గ్రేటర్ కమిషనర్ ఆర్ వి కర్ణన్


కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో మార్నింగ్ వాకర్స్ తో మాట్లాడుతున్న గ్రేటర్ కమిషనర్ ఆర్ వీ కర్నన్

బుద్వేల్, నవంబరు 19 (ప్రభాత ఉదయం) : కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను 2026 మార్చి లోగా క్రీడాకారులకు అందుబాటులోకి వచ్చేలా చూడాలని గ్రేటర్ కమిషనర్ ఆర్ వి కర్ణన్ సంబదిత అధికారులకు సూచించారు. రాజేంద్రనగర్ సర్కిల్ కాటేదాన్ లో ఉన్న స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను బుధవారం ఉదయం ఆయన వివిధ శాఖల అధికారులతో కలసి పరిశీలించారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ మార్నింగ్ వాక్ చేస్తున్న స్థానికులతో ఆయన మాట్లాడారు. అనంతరం ఆయన అధికారులను స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ఏఏ పనులు పెండింగ్ లో ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. స్విమ్మింగ్ పూల్ లో నీటి ని నింపి పరీక్షలు చేశాక దానిని క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేయడంతో పాటు వాలీబాల్ కోర్టు ను కూడా ఏర్పాటు చేస్తే మంచిదన్నారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సౌకర్యం తదితర పనులన్నింటిని పూర్తి చేయాలన్నారు. గ్రేటర్ కమిషనర్ వెంట దక్షిణ మండలం జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి , ప్రాజెక్స్ విభాగం ఎస్ఈ శ్రీనివాస్, రాజేంద్రనగర్ రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి సురేందర్ రెడ్డి, ఈఈ డి.నరేందర్ గౌడ్ తో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## పార్కుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తా: క్రాంతి శ్రీనివాస్ రెడ్డి


రాంనగర్ కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (అల్వాల్ సర్కిల్) నవంబర్ 19 (ప్రభాత ఉదయం) పార్కుల అభివృద్ధికి చేస్తానని స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం రాంనగర్ కాలనీలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని కాలనీ వాసులు ఆమెకు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వస్తావస్తాంగా మారిన డ్రైనేజీ వ్యవస్థలోను మెరుగుపరచడమే కాకుండా పార్కును అభివృద్ధి చేయాలని సంబంధిత అధికారులకు విన్నవించారు. ఆదివారం పార్కును ప్రజలకు అందుబాటులోకి తేవాలని దానికోసం పనులు పూర్తి చేసేందుకు అధికారులతో మాట్లాడనని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈ వరుణ్ దేవ్, కాలనీ వాసులు బాలసుబ్రమణ్యం, రాజశేఖర్, రాజేందర్ రెడ్డి, నాగార్జున, శ్రీనివాసులు తో పాటు స్థానిక నాయకులు యాదగిరి గౌడ్, సాజిద్, రామారావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608